క్లుప్తంగా

గంగిరెద్దులతో సందడి



రాయపర్తి: సంక్రాంతి పండగను పురస్కరించుకొని పల్లెల్లో గంగిరెద్దుల సందడి మొదలైంది. బసవన్నలను తిప్పుతూ భిక్షాటన చేస్తున్నారు. ఈ క్రమంలో మండలంలో సంక్రాంతి శోభ సంతరించుకుంది. ఇంటింటికి తీసుకెళ్లిన గంగిరెద్దులకు మహిళలు మొక్కి భిక్ష వేస్తుండడంతో పండగ వాతావరణం కనపడుతోంది.

అయ్యప్పస్వాముల ఇరుముడి ధారణ



సంగెం: మండలంలోని గవిచర్ల గ్రామంలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం అయ్యప్పస్వాముల ఇరుముడి ధారణ కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. మండల దీక్ష పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములకు కొంతం యాదగిరి గురుస్వామి ఇరుముడి ధారణ చేయించారు. ఈ సందర్భంగా లింగాల రవీందర్‌రెడ్డి, మూల రాజు, అచ్చ రాజు, రాయపురం రాజేశ్, నాగమళ్ల సురేశ్ అన్నదానం చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు ముడిదేని చెర్రి, వజ్జికేశవుల రాజు, దొనికెల శ్రీధర్, గుళ్లపల్లి రాజు, మైనర్‌స్వామి, కుమారస్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు. మాలధారణ అనంతరం అనంతరం అయ్యప్ప స్వాములు శబరిమలై యాత్రకు బయలుదేరి వెళ్లారు.

విద్యార్థికి అభినందన

నెక్కొండ: కరాటే పోటీల్లో ప్రతిభ చాటిన మండల కేంద్రంలోని సెయింట్ థెరిస్సా హైస్కూల్ విద్యార్థి మాలోతు భరత్‌కుమార్‌ను ప్రిన్సిపాల్ చల్లా యాకూబ్‌రెడ్డి, డైరెక్టర్ మమత అభినందించారు. అనంతరం ప్రిన్సిపాల్, డైరెక్టర్ మాట్లాడారు. భరత్ కుమార్ సోమవారం జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలో బ్లాక్ బెల్ట్ అండర్–13 విభాగంలో ప్రతిభ చాటి మొదటి స్థానంలో నిలిచాడని చెప్పారు. కరాటే క్రమశిక్షణ, ఆత్మరక్షణకు దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ దర్వాజ ప్రతిష్ఠాపన

గీసుకొండ: గ్రేటర్ వరంగల్ పరిధిలోని 15వ డివిజన్ పోతరాజుపల్లిలో నిర్మిస్తున్న అభయాంజనేయస్వామి ఆలయ ప్రధాన దర్వాజకు పండితుడు శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాపన చేశారు. కార్యక్రమంలో స్థానిక పెద్దలు మంద బాబూరావు, శీలం సారంగం, బల్లు ప్రభాకర్, శీలం పైడి, బూర్గుల నర్సింగరావు, గట్టికొప్పుల సాంబయ్య, మడికొండ వేణు పాల్గొన్నారు.


ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ

సంగెం: ప్రజాపాలన దరఖాస్తులను మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల్లో కంప్యూటరీకరణ సోమవారం కొనసాగింది. అధికారులు వెబ్‌సైట్‌లో దరఖాస్తులను నమోదు చేశారు. కంప్యూటరీకరణను తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీఓ రవీందర్, ఎంపీఓ కొమురయ్య, ఏఓ యాకయ్య పర్యవేక్షించారు.

బైక్ ఢీకొని చిరువ్యాపారికి గాయాలు

వర్ధన్నపేట: బైక్ ఢీకొని సైకిల్‌పై వెళ్తున్న కూరగాయల చిరువ్యాపారికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని ఇల్లంద గ్రామ శివారులో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఇల్లందకు చెందిన సాతుపెల్లి ఎల్లయ్య వర్ధన్నపేటలో సోమవారం కూరగాయాలు విక్రయించి సాయంత్రం తిరిగి ఇల్లందకు సైకిల్‌పై వస్తుండగా ఇల్లంద శివారులోని ఎస్సీ కాలనీ సమీపంలో జాతీయ రహదారిపై గుర్తు తెలియని ద్విచక్రవాహనదారుడు వెనుక నుంచి ఢీకొట్టి వెళ్లిపోయాడు. ఈ ప్రమాదంలో ఎల్లయ్య తలకు గాయమై రక్తస్రావం అయింది. స్థానికులు ఎల్లయ్యను వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపినట్లు సమాచారం.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం



గీసుకొండ: ధర్మారంలోని జెడ్పీ హైస్కూల్‌లో 27 ఏళ్ల క్రితం నాటి టెన్త్ విద్యార్థులు సోమవారం సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించారు. నాటి గురువులను సన్మానించారు. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరి నొకరు ఆప్యాయంగా పలకరించుకుని సందడి చేశారు. రిటైర్డ్ గెజిటెడ్ హెచ్‌ఎం నర్సింహారెడ్డి, టీచర్లు వేణుగోపాల్, మేరీ, రాజేందర్, హేమలత, జ్యోతి, స్వర్ణలత, పూర్వవిద్యార్థులు ఏ.రాజు, స్వరూప, బి.రాజ్‌కుమార్, పి.నరేశ్ గుప్తా, కే.రజిత, కే.వేణు, శాకీర్ పాల్గొన్నారు.

‘గృహలక్ష్మి’ బిల్లులు మంజూరు చేయాలి



సంగెం : కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు



ఖానాపురం : తహసీల్దార్ కిరణ్‌కుమార్‌కు వినతిపత్రాలు అందజేస్తున్న లబ్ధిదారులు



చెన్నారావుపేట : తహసీల్దార్ ఫణికుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న లబ్ధిదారులు

సంగెం: గత ప్రభుత్వం మంజూరు చేసిన గృహలక్ష్మి ఇళ్ల లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు సంగెం, గీసుకొండ జెడ్పీటీసీలు సుదర్శన్‌రెడ్డి, ధర్మారావు కలెక్టరేట్‌లో సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. మొత్తం 1395 మంది లబ్ధిదారులు పాత ఇళ్లను కూల్చి ఇళ్ల నిర్మాణం చేపట్టారని తెలిపారు. అధికారులు స్పందించి లబ్ధిదారులకు దరఖాస్తు అవసరం లేకుండానే అభయహస్తం పథకంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు.

నల్లబెల్లి: గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ మండలంలోని రంగాపురం, గుండ్లపహాడ్, నల్లబెల్లి తదితర గ్రామాల ప్రజలు తహసీల్దార్ రాజేశ్‌కు వినతిపత్రం అందజేశారు. తొలుత తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలపగా బీఆర్‌ఎస్ నాయకులు బట్టు సాంబయ్య, గన్నారం అఖిల్, గుగులోతు



నల్లబెల్లిలో..

సమ్మయ్య మద్దతు తెలిపారు. కార్యక్రమంలో బొట్ల శ్రీనివాస్, లింగారెడ్డి, విజయ, లక్ష్మి, ఇందిర, శోభ, వజ్రా, అమ్మి, స్వప్న, కవిత, లక్ష్మి పాల్గొన్నారు.

ఖానాపురం: ఇందిరమ్మ ఇళ్ల పథకంలో తమకు ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ గృహలక్ష్మి పథకం లబ్ధిదారులు అశోక్, సుధాకర్, శైలజ, తదితరులు తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఎంపీడీఓ సుమలవాణిలకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో లబ్ధిదారులు అరుణ, స్వప్న, పద్మ, సుమలత, సాగర్, కృష్ణ, భాస్కర్, నర్సయ్య, కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.



దుగ్గొండిలో..

చెన్నారావుపేట: తమకు బిల్లులు చెల్లించాలని కోరుతూ తహసీల్దార్ ఫణికుమార్‌కు బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి గృహలక్ష్మి లబ్ధిదారులకు వినతిపత్రం అందించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. కార్యక్రమంలో లబ్ధిదారులు బొల్లెపల్లి లక్ష్మి, జ్యోతి, బోడ కల్పన, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి: గృహలక్ష్మి ఇళ్లు మంజూరైన తమకు ఆర్థిక సాయం అందించాలని కోరుతూ లబ్ధిదారులు తహసీల్దార్ రవిచంద్రారెడ్డికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి

నెక్కొండ: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తేనే మండల అభివృద్ధి సాధ్యమౌతుందని ఎంపీపీ జాటోతు రమేశ్‌నాయక్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించగా పలువురు సర్పంచ్‌లు సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లారు. యాసంగి పంటలకు సరిపడా నీరు అందేలా చూడాలని సర్పంచ్‌లు గరికపాటి హన్మంతరావు, లావుడ్యా హరికిషన్ నీటిపరుదాల శాఖ అధికారులను కోరారు. రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించామని అధికారులు తెలిపారు. అభయహస్తంలోని ఆరు గ్యారంటీల అమలులో పారదర్శకత పాటించాలని ఎంపీటీసీలు సూచించారు. వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలను చదివి



మాట్లాడుతున్న ఎంపీపీ రమేశ్‌నాయక్

వినిపించారు. గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను కొనసాగించి, త్వరగా పూర్తి చేయాలని తీర్మానం చేశారు. ఎంపీపీ రమేశ్ మాట్లాడుతూ మండల సమగ్రాభివృద్ధి దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఐక్యతతో పాటుపడాలని ఆకాంక్షించారు. సమావేశంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ లావుడ్య సరోజ, తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత నేత్ర వైద్యపరీక్షలు

రాయపర్తి: రేపు (ఈనెల 10న) వర్ధన్నపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్యపరీక్షలు నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు రావుల అనిల్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలానికి చెందిన కంటి సమస్యలు ఎదుర్కొంటున్న పేదల కోసం జీపీ ఆవరణలో వైద్యపరీక్షలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వైద్యపరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామన్నారు. సమావేశంలో క్లబ్ సెక్రటరీ బుద్ధ సునీల్‌కుమార్, ట్రెజరర్ తేరాల మధు పాల్గొన్నారు.

తండ్రిపై దాడి చేసినందుకు జైలు

సంగెం: తండ్రిపై దాడి చేసిన కొడుక్కు న్యాయమూర్తి మూడ్రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై భరత్ తెలిపారు. మండల కేంద్రానికి చెందిన రాయపురం కుమార్ (30) అతడి తండ్రి మల్లయ్యను గత నెల 24న దుర్భాషలాడి చేయి చేసుకున్నాడు. మల్లయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుడిని వరంగల్ సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

శాస్త్రీయ దృక్పథంతో మేలు



చెకుముఖి పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి, తదితరులు

● ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట: శాస్త్రీయ దృక్పథంతో విద్యార్థులు మేలు జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జన విజ్ఞాన వేదిక, తెలంగాణ సర్వ శిక్షా అభియాన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న చెకుముకి సంబురాల పోస్టర్‌ను సోమవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థులకు శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని అలవర్చేలా చెకుముకి నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు జరిగే సంబురాల్లో ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం జేవీవీ జిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ వీఎం. జయుడు మాట్లాడారు. ప్రభుత్వ, ప్రైవేటు హైస్కూళ్లలో 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు ఈనెల 19న పాఠశాల స్థాయి పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే జనవరి 27న మండల, ఫిబ్రవరి 3న జిల్లా, 9 నుంచి 11 రాష్ట్ర స్థాయిల్లో పోటీలు ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో జేవీవీ అధ్యక్షుడు డాక్టర్ పెండెం భాస్కర్, ప్రధాన కార్యదర్శి మోతె ఇంద్రసేనారెడ్డి, పర్యావరణ విభాగం కన్వీనర్ రాయబోసు, ఉపాధ్యక్షుడు సురేశ్, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, ట్రస్మా నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు పాశికంటి రమేశ్, బాధ్యులు గోనెల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశలో పదో తరగతి కీలకం

● రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ శంకర్‌రెడ్డి

చెన్నారావుపేట: విద్యార్థి దశలో పదో తరగతి కీలకమని రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో ఆ క్లబ్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు సోమవారం ఆల్ ఇన్ వన్ గైడ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శంకర్‌రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వారిలో అత్యధికులు పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారే ఉంటారని చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మెరుగైన జీపీఏ సాధించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. తద్వారా ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల కీర్తిప్రతిష్ఠలు ఇనుమడింపజేయాలని



మాట్లాడుతున్న క్లబ్ గవర్నర్ శంకర్‌రెడ్డి

చెప్పారు. ఉత్తమ జీపీఏ సాధించే విద్యార్థులను ప్రోత్సహించేందుకు గడియారాలు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పాపమ్మ, క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ఇరుకు కోటేశ్వర్‌రావు, నర్సంపేట క్లబ్ ప్రెసిడెంట్ బాదం రంజిత్‌కుమార్, పూర్వ అధ్యక్షులు గుడిపూడి పవన్‌కుమార్, బాధ్యులు నంద్యాల కృష్ణారెడ్డి, నామాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలతోనే బ్యాంకు ఉన్నతి

నల్లబెల్లి: ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తేనే జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఉన్నతి సాధిస్తుందని నోడల్ అధికారి స్రవంతి స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని ఆ బ్యాంకును సోమవారం ఆమె సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం రైతులకు అందాల్సిన సేవలపై మేనేజర్ కత్తుల నరేందర్‌తో చర్చించారు. బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. తద్వారా బ్యాంకును ప్రజలకు, రైతులకు మరింత చేరువ చేయాలని సూచించారు.



బ్యాంకులో రికార్డులను పరిశీలిస్తున్న స్రవంతి

ఖాతాదారులకు అవగాహన కల్పించాలని చెప్పారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

సర్వీసుకు దిక్సూచిలా క్యాలెండర్, డైరీ



నర్సంపేట: క్యాలెండర్, డైరీలను ఆవిష్కరిస్తున్న నాయకులు



చెన్నారావుపేట : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ రత్నమాల, ఉపాధ్యాయులు

● డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి కొమ్మాలు

నర్సంపేట: సర్వీసు పరంగా క్యాలెండర్, డైరీలు దిక్సూచిగా పని చేస్తాయని డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి కునమల్ల కొమ్మాలు, మండల మానిటరింగ్ అధికారి (ఎంఎంఓ) కొర్ర సారయ్య తెలిపారు. పట్టణంలోని విద్యా వనరుల కేంద్రంలో డీటీఎఫ్ క్యాలెండర్లు, డైరీలను సోమవారం వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఉద్యోగ బాధ్యతలతోపాటు విధి నిర్వహణలో చేపట్టాల్సిన కార్యాచరణను తెలియజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆ ఫెడరేషన్ మండల అధ్యక్షుడు సర్దార్, ప్రధాన కార్యదర్శి పూజారి రవి, నాయకులు కొర్ర చందర్, మర్ద వెంకటేశ్వర్లు, కే.నాగేశ్వర్, పి.సంతోశ్‌కుమార్, పాలడుగుల రాజేందర్, బుచ్చిరాములు, గోపాల్‌రావు, రమేశ్, కిషన్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

చెన్నారావుపేట: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ సెంటర్‌లో పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈఓ రత్నమాల, ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్‌రెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం పాపమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడారు. విద్యారంగ అభివృద్ధికి యూనియన్ చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పూజారి సురేందర్, ప్రధాన కార్యదర్శి గుండేటి మహేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇంద్ర కరుణాకర్‌రెడ్డి, పోలెపల్లి రవి, గుగులోతు శేఖర్, లడె రవీందర్, విజేందర్, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, రాజేందర్, ఇంద్రసేనారెడ్డి, కుమారస్వామి, జ్యోతి, మాధురి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ



పర్వతగిరి: మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ డీఈ చింతపట్ల పాపారావు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు సోమవారం పరామర్శించారు. తొలుత పాపారావు చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది శేఖర్‌రావు, ఎంపీటీసీలు మహేంద్ర, సరోజన లచ్చునాయక్, టౌన్ ప్రెసిడెంట్ రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్‌కు..

నర్సంపేట: 13వ వార్డు కౌన్సిలర్ రుద్ర మల్లీశ్వరి ఓంప్రకాశ్‌ను వారి కోడలు ఇటీవల అమెరికాలో మృతి చెందిన క్రమంలో మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటనారాయణ పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ కుటుంబానికి..

పట్టణానికి చెందిన సీనియర్ ఫొటోగ్రాఫర్ బల్సుకురి కృష్ణ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల గౌరవ అధ్యక్షుడు గట్ల అమరేందర్, మండల అధ్యక్షుడు గిరగాని దుర్గస్వామి ఆధ్వర్యంలో పరామర్శించారు. తొలుత కృష్ణ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు బాలచందర్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ కుటుంబానికి..

ఖానాపురం: మండలానికి చెందిన మాజీ ఎంపీపీ ఎద్దు చిన్న వీరయ్యయాదవ్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్ పరామర్శించారు. తొలుత వీరయ్య యాదవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం పట్టణ నాయకులు దూదిమెట్ల దూడయ్య, ఆబోతు రాజ్‌కుమార్, వెంకన్న, వీరయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

గీసుకొండ: మండలంలోని మచ్చాపూర్‌కు చెందిన డేగల కుమారస్వామి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి మనుగొండకు చెందిన కాంగ్రెస్ నాయకుడు అల్లం బాలకిశోర్‌రెడ్డి పంపించిన రూ.5 వేల నగదు మర్రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మాదాసి రాంబాబు, చేరాలు, రాజ్‌కుమార్, సమ్మయ్య పాల్గొన్నారు.

ప్రజాపోరాటాలతో టీటీడీపీకి పూర్వవైభవం

వర్ధన్నపేట: ప్రజాపోరాటాలతో టీటీడీపీ పూర్వవైభవం వస్తుందని రాష్ట్ర నాయకుడు గట్టు ప్రసాద్‌బాబు, వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ చాడ మరియ సురేఖ తెలిపారు. పట్టణంలోని భారతీయ నాటక కళాసమితి ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశానికి మరియ సురేఖ అధ్యక్షత వహించగా ప్రసాద్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేసి పోరాటాలు నిర్మించాలని సూచించారు. తద్వారా పార్టీని బలోపేతం చేయాలని చెప్పారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ మరియ సురేఖ మాట్లాడుతూ పార్టీ పేదల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలులో చిత్తశుద్ధితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా ప్రజాపక్షాన నిలవాలని శ్రేణులకు సూచించారు. సమావేశంలో నాయకులు చాడ కరుణాకర్, సృజిత్ తరుణ్, వరుణ్, సుజాత, లక్ష్మి, ఎలిషా, లలిత, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య అక్షింతల పంపిణీ



పర్వతగిరి : అక్షింతలు పంపిణీ చేస్తున్న సభ్యులు



నెక్కొండ : శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు



సంగెం : తిమ్మాపూర్‌లో..

పర్వతగిరి: మండలంలోని అన్నారం గ్రామంలో అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీరామ జన్మభూమి అయోధ్యలో పూజలందుకున్న అక్షింతలను సోమవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సంయోజక్ చేబెల్లి మహేందర్ యాదవ్ మాట్లాడారు. ఇంటింటికీ అక్షింతలతోపాటు రామ మందిర చిత్రపటం, నివేదన పత్రం అందజేసినట్లు తెలిపారు. ప్రజలు ఈనెల 22న పూజలు చేయాలని సూచించారు. సహ సంయోజక్ గొల్లపల్లి సంతోశ్ మాట్లాడుతూ 22న సాయంత్రం ఇళ్ల ముందు దీపాలు వెలిగించాలని కోరారు. కార్యక్రమంలో పూజారి రామగిరి దామోదరచార్యులు, రామ సేవకులు గొల్లపల్లి అనిల్, చెలుకలపెల్లి జంపయ్య, రాగి రత్నాకర్, బుర్ర సంతోశ్, గొల్లపెల్లి రాకేశ్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ: మండల కేంద్రంలో అయోధ్య అక్షింతలను రామ భక్తులు ఇంటింటికీ అందజేశారు. మహిళలు మంగళహారతులతో రామ భక్తులకు స్వాగతం పలికారు. తొలుత గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో కొంకాల సతీశ్, పలుసం పూర్ణచందర్, అంబాల రాంగోపాల్, కక్కెర్ల అనిల్‌కుమార్, కక్కెర్ల నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంగెం: మండలంలోని తిమ్మాపూర్‌లో అయోధ్య రామాలయ అక్షింతలను బీజేపీ నాయకులు కీసరి వీరయ్య, కాగితాల రమణాచారి ఆధ్వర్యంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, రామ భక్తులు పాల్గొన్నారు.

నల్లబెల్లి: మండలంలోని బుచ్చిరెడ్డిపల్లిలో శోభాయాత్ర నిర్వహించారు. మండల కేంద్రంలోని సీతారామాంజనేయస్వామి ఆలయం నుంచి అక్షింతలు తీసుకురాగా మహిళలు మంగళహారతులతో



నల్లబెల్లిలో..

స్వాగతం పలికారు. తొలుత స్థానిక అంజనేయస్వామి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం పల్లకిలో క్షింతలు ఉంచి ప్రధాన వీధుల్లో రామనామస్మరణతో శోభాయాత్ర నిర్వహించారు. అయోధ్య అక్షింతలను భక్తులు ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. తొలుత మండల కేంద్రంలో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు కొండ కృష్ణస్వామి, శ్రీనివాస శర్మ, సర్పంచ్ నూనవత్ వెంకన్న, ఉపసర్పంచ్ భూక్య బాలాజీ, గురుస్వాములు గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

రాయపర్తి: మండలంలోని కాట్రపల్లికి చెందిన సోమక్క ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక సోమయ్య ఆధ్వర్యంలో క్వింటా బియ్యం అందజేశారు. తొలుత బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

నివాళి

మండలంలోని తిర్మలాయపల్లికి చెందిన డొంక సురేశ్ మృతి చెందగా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముద్రబోయిన వెంకటేశ్వర్లు నివాళులర్పించారు. కార్యక్రమంలో రామశేఖర్, ఎల్లయ్య, రమేశ్, యాకాంబ్రం, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల సమస్యలు పరిష్కరించాలని వినతి

నర్సంపేట రూరల్ : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంద నరేశ్, బొట్ల నరేశ్ జిల్లా కలెక్టర్‌కు కలెక్టరేట్‌లో సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు సమస్యలు వివరించారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని సాంఘీక, గిరిజన సంక్షేమ, మహాత్మ జ్యోతిరావు పూలే, గురుకుల పాఠశాల, మైనార్టీ గురుకులాల మెస్ బిల్లులు అందక ఆర్నెళ్లగా కాంట్రాక్టర్లు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. పలు బిల్స్ పెండింగ్‌లో ఉన్నాయని, సొంత భవ



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నాలను లేవని చెప్పారు. బిల్లు బకాయిలు చెల్లించాలని, సొంత భవనాలు నిర్మింపజేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం



చెన్నారావుపేట: మండల కేంద్రంలోని కేజీబీవీలో విధులు నిర్వహించి బదిలీ అయిన ఉపాధ్యాయులు సబిత, మంజుల, సంధ్య, అనిత, నాగరాణి, మౌనిక, స్వరూపలను స్కూల్ ఆవరణలో సోమవారం మెమొంటోలు అందించి సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి మాట్లాడారు. విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దడంతోపాటు ఎనలేని సేవలు అందించారని అభినందించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, ఉపాధ్యాయురాలు సబితలను లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కాసుల రవికుమార్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు నర్మెట్ట యాదగిరి ఆధ్వర్యంలో సత్కరించారు. కారర్యక్రమంలో తేజస్విని, షాహిన, రజిత, రజిని, పల్లవి, రాజ్యలక్ష్మి, దేవిక, ఉమ, కవిత, మౌనిక, విపంచి, సుజాత, మౌనిక, కమల, రజిత, స్వప్న పాల్గొన్నారు.